# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక



## తిరుపతి నెల్లూరు



శనివారం 25 నవంబర్ 2023 పేజీలు : 6


## ముఖ్యమంత్రి జగన్‌ని కలిసిన ఎమ్మెల్యే కిలివేటి



2




నారాయణ వనం మండలం వద్ద స్కూల్ బస్సు కారు ఢీ

నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో రహదారులు రక్తమోడాయి. ఈ రెండు జిల్లాల్లో ఘోర రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అతివేగమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఎదురెదురుగా వస్తున్న స్కూల్ బస్సు, కారు.. నెల్లూరు జిల్లాలో ఆగి ఉన్న లారీని కారు ఢీకొట్టింది. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్)

- తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు
- నారాయణ వనం మండలం వద్ద స్కూల్ బస్సు కారు ఢీ
- కావలి వద్ద లారీని ఢీకొన్న స్విఫ్ట్ డిజైర్
- వేర్వేరు చోట్ల జరిగిని ఈ ప్రమాదాల్లో ఏడుగురు మృతి

# నెత్తురోడిన... రహదారులు!

2

## కొంపముంచిన అతివేగం

కావలి వద్ద లారీని ఢీకొన్న స్విఫ్ట్ డిజైర్



## ఉరకలేస్తున్న స్వర్ణముఖి

### స్వర్ణముఖిలోకి భారీగా చేరుకుంటున్న వర్షపు నీరు

**వాకాడు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వాకాడు మండల కేంద్రంలో ఉన్న స్వర్ణముఖ నది లోకి భారీగా వరద నీరు చేరుకుంటున్నది. ప్రస్తుతం వరద ప్రవాహం ఉరకలేస్తున్నట్టుగా ఉంది. దాదాపు పూర్తిస్థాయిలో బ్యారేజ్ లోకి జలాలు వచ్చినట్లు స్వర్ణముఖి బ్యారేజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుబ్బారావు తెలిపారు. గురువారం నుండి స్వర్ణముఖి జలాలను ***మిగతా 2వ పేజీలో***



## 108 సిబ్బంది సేవలు భేష్

- అసాధారణ కాన్పు చేసి శిశువుడు ప్రాణం పోసిన సిబ్బంది

2



## 99 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చిన సీఎం జగన్

- వైసిపి మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి
- వైసిపి జిల్లా కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్

2



ప్రజాప్రశ్న
శనివారం 25 నవంబర్ 2023



## సీఎం జగన్‌ని కలిసిన ఎమ్మెల్యే కిలివేటి

**సూళ్లూరుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సీఎం జగన్మోహన్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య కలిశారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ఎన్ డి సి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, శ్రీ చంగాలమ్మ పరమేశ్వర దేవస్థానం చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి ఉన్నారు.

## ఉరకలేస్తున్న స్వర్ణముఖి

**మొదటిపేజీ తరువాయి :** చెరువులకు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. నదిలోకి వరద ప్రవాహం తీవ్రత ఎక్కువైతే పరిస్థితులు బట్టి దిగు భాగానికి జలాలు విడుదల చేయడం జరుగుతుందని, నదీ ప్రవాహ దిగువ భాగం ఉన్న వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు.స్వర్ణముఖి ఆయకట్టు పరిధిలోని అన్ని చెరువులకు జలాలు విడుదల చేస్తామన్నారు.

## 108 సిబ్బంది సేవలు భేష్

**ఓజిలి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** మార్గ మధ్య లో నిండు గర్భిణీ కి నాయుడుపేట 108 సిబ్బంది అసాధారణ కాన్పును సాధారణ కాన్పుచేసి పండంటి మగ బిడ్డకు పురుడుపోసిన సంఘటన శుక్రవారం జరిగింది. నాయుడుపేట 108 సిబ్బంది ఓజిలి మండలం కుందాం గ్రామం రాజుపాలెం గిరిజన కాలనీకి చెందిన బండి.సింధు 2వ కాన్పు నొప్పులు ఎక్కువ అవడంతో శుక్రవారం మధ్యాహ్నం 2గంటల కు108 అంబులెన్స్ కు ఫోన్ చేశారు.నాయుడుపేట 108 అంబులెన్స్ సిబ్బంది ఈ ఏం టి బల్లి.కిరణ్ కుమార్ , పై ల ట్ పల్లం. సతీష్ హుటాహుటిన బయలుదేరి కుందాం కు చేరుకుని నిండు గర్భిణీ ని అంబులెన్స్ లోకి తరలించి గుడూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో కాన్పు నొప్పులు ఎక్కువ అవడంతో అంబులెన్స్ లొనే ఆన్లైన్ డాక్టర్ మహేశ్వరి సలహాలు ఆన్లైన్ లో తీసుకుంటూ బిడ్డ మెడకు జరాయువు చుట్టుకొని ఉండడంతో తల వచ్చి ఆగిపోవడం తో ఆన్లైన్ డాక్టర్ మహేశ్వరి సలహాలతో బిడ్డ ను పూర్తిగా డెలివరీ చేశారు.ఈ కష్ట తరమైన కాన్పును 108 అంబులెన్స్ లొనే ఈ ఎం టి బల్లి కిరణ్ కుమార్ చాక చక్యం గా పూర్తి స్థాయి డెలివరీ చేసి బిడ్డకు నియోనేటల్ కేర్ ఇవ్వడంతో బిడ్డ ఏడవడం మొదలు పెట్టింది. బిడ్డ ఎడవడంతో ఒక్కసారిగా తల్లి ముఖములో చిరునవ్వు వచ్చింది. పండంటి మగ బిడ్డ పురుడు పోసుకుంది.తల్లి బిడ్డా క్షేమంగా ఉండడంతో తల్లి బిడ్డను 108 లో తరలించి గుడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.వీరి కుటుంబ సభ్యలు కూడా ఒక్కసారిగా ఆనందపడ్డారు. 108 సిబ్బంది అంబులెన్స్ లొనే పురుడు పోయడం తో నాయుడుపేట 108 సిబ్బంది ని సింధు కుటుంబసభ్యులు అభినందించారు.ఈ విషయం తెలుసుకొని కష్ట తరమైన కాన్పును సాధారణ కాన్పు చేసి పండంటి మగ బిడ్డను ఎంతో చాకచక్యంగా డెలివరీ చేసినందుకు గాను తిరుపతిజిల్లా108 అంబులెన్సు ల నిర్వాహణా జోనల్ మేనేజర్ రాకేష్,ఆపరేషన్ ల్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాసులు108 అంబులెన్సు సిబ్బంది ని అభినందించారు.



# నెత్తురోడిన రహదారులు

- నలుగురు మృతి
- మరో మహిళ కు తీవ్ర గాయాలు



**తిరుపతి బ్యూరో (ప్రశ్న న్యూస్) :** నెల్లూరు తిరుపతి జిల్లాల్లో శుక్రవారం వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.పలువురు గాయపడ్డారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి జిల్లాలోని నారాయణవనం మండలం వద్ద ఎదురుగా వస్తున్న స్కూల్ బస్సును కారు ఢీకొట్టింది. దీంతో కారులోని నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందగా.మరో మహిళ తీవ్రంగా గాయపడింది. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించగా. ఆమె పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు వైద్యులు వెల్లడించారు. స్కూల్ బస్సులోని పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అలాగే, నెల్లూరు జిల్లా కావలి మండలం మద్దూరుపాడు వద్ద జాతీయ రహదారిపై ఆగివున్న లారీని ఓ కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు ఇద్దర్నీ చికిత్స కోసం కావలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. బాధితులు తిరుపతి నుంచి విజయవాడకు వెళ్తుండగా ప్రమాదం జరిగింది. మృతుల్లో ఇద్దర్ని విజయవాడ భవానీపురం వాసులుగా గుర్తించారు. లారీని ఢీకొట్టి స్విఫ్ట్ కారు బోల్తా పడి. అందులోని ప్రయాణిస్తున్న వారు ప్రాణాలు కోల్పోయారు. తీవ్రగాయాల పాలైన మరో ఇద్దరిని నెల్లూరు ఆస్పత్రికి తరలించారు. కారులో ఇరుక్కున్న మృతదేహాలను అతికష్టం మీద పోలీసులు బయటకు తీశారు. ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జయ్యింది. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఘటనా స్థలికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని.పోస్ట్‌మార్టం కోసం పంపినట్టు తెలిపారు.

### సత్యవేడులో

సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణ వనం మండలంలోని బైపాస్ రోడ్డులో కారు స్కూల్ బస్సు ఢీకొని కారులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో మహిళకు తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉంది.పుత్తూరు మండలం పరమేశ్వర మండలం గ్రామానికి చెందిన రమేష్(60), పుష్ప(55), భాను(42), వనజాక్షమ్మ(60), శివమ్మ(55) లు కారులో తమిళనాడులోని పెరంబురులో నిశ్చితార్థానికి వెళ్లి తిరిగి వస్తుండగా..నారాయణ వనం బైపాస్ వద్ద ఎదురుగా శ్రీ వెంకటేశ పెరుమాళ్ కళాశాలకు చెందిన బస్సు కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న రమేష్, పుష్ప, భాను, వనజాక్షమ్మ సంఘటన స్థలంలోనే మృతి చెందారు.మరో మహిళ శివమ్మకు తీవ్ర గాయాలతో కొట్టుమిట్టాడుతుండగా స్థానికులు చికిత్స నిమిత్తం తిరుపతి రుయా కు తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీధనమల్లి స్కూల్లో నాడు నేడు పనులు పూర్తి



**దొరవారి సత్రం ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్కూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని స్కూళ్లను నాడు నేడు పథకం కింద వాటి రూపురేఖలు మారిస్తే శ్రీధనమల్లి స్కూల్ నందు నాడు నేడు పనులు పూర్తయ్యాయి బిల్లులు కూడా పూర్తిగా జమ అయ్యాయి కానీ పనులు చేపించిన వాళ్లు మాత్రం స్కూలు ముందు ఉన్న కొలను మాత్రం మరిచిపోయారు చిన్నపాటి వర్షానికి స్కూలు ముందు అన్ని వర్షపు నీళ్ళు నిలబడ్డ ఉపాధ్యాయులు గాని మండల విద్యాశాఖ అధికారులు గాని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది బడినుండి బయటకు వస్తే ఆ కొలనులో నుండి ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి మరియు ఉపాధ్యాయులు ఎందుకు పట్టించుకోవడం లేదు దీనిపై సంబంధిత అధికారులు స్పందించి నాడు నేడు పనులు పూర్తయిన స్కూల్లోనే ఎలా ఉంటే మిగిలిన స్కూలు పరిస్థితి ఏంటి అని ఆరా తీసి నీళ్లు బయటకు వెళ్లేలాగా చూడాలని పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# 99 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చిన సీఎం జగన్

**నాయుడుపేట ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** 2019ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే 99 శాతం అమలు చేసిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్ అన్నారు.నాయుడుపేట మండలంలోని కల్లిపేడు సచివాలయంలో శుక్రవారం ఓట్టూరు కిషోర్ యాదవ్ ఆధ్వర్యంలో వై.ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవరత్నాలు పథకాల్లో భాగంగా కుల మత రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందజేసి వారి జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వెలుగు నింపారన్నారు.రాష్ట్రంలో నూతనంగా గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ఎంతో మంది నిరుద్యోగులకు గ్రామ సచివాలయాల్లో ఉద్యోగాలు కల్పించి నిరుద్యోగ యువతను ఆదుకున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంద న్నారు.నాడు నేడు ద్వారా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలు,వైద్య శాలలు అభివృద్ధి చేసిన ఘనత జగనన్నకిదక్కుతుందన్నారు.సంక్షేమ పథకాలు అమలు చేసిన బోర్డుని ఆవిష్కరించి,జెండా ఎగరవేశారు. ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు అమలు చేసిన కరపత్రలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలంటే మరోసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ప్రతి సచివాల యంలో రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేసి పాలనను గడప వద్దకే తెచ్చార న్నారు.హెల్త్ సెంటర్ల



ద్వారా నాణ్యమైన వైద్యం ఇంటి ముందు కేఅందేలా చేశారన్నారు.గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు.జగనన్న పాలనలో నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నా యన్నారు.అనంతరం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ అత్తికాయల కృష్ణవేణి,సచివాలయం కన్వీనర్లు అత్తికాయల సుధాకర్ సుంకర పవన్, అత్తి కాయల హరినాథ్,వైసీపీ నాయ కులుముమ్మడి నారాయణ,పల కాల కృష్ణయ్య,అత్తికాయలు శీనయ్య,ఈఓపిఆర్డి సచివాల య,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రశ్న
శనివారం 25 నవంబర్ 2023

# సంపూర్ణ సంక్షేమం జగనన్నకే సాధ్యం







## మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి..!!

**ఓజిలిప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఓజిలి మండలం కురుగొండ సచివాలయం నందు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని వైకాపా నాయకులు,అధికారులు నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గాంధీ మహాత్ముడు కలలగన్న గ్రామ స్వరాజ్యానికి అనుగుణంగా గ్రామ సచివాలయ వాలంటరీ వ్యవ స్థను ఏర్పాటు చేసి,ప్రజల ముంగిటికే ప్రజా పాలన అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంద న్నారు.నాడు-నేడు పథకం ద్వారా విద్యావ్యవస్థ రూపు రేఖలు మార్చి..కార్పొరేట్ తరహా విద్యను అందిస్తున్నారని కొన్నియాడారు.ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ..జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా మెరుగైన వైద్యం అందిస్తున్నా రని తెలిపారు.జగనన్న చేయూత,తోడు,ఆసరా వంటి పథకాల ప్రవేశపెట్టి మహిళ ఆర్థిక అభివృద్ధి కి కృషి చేశారని తెలిపారు.మహిళల రక్షణ కొరకు దిశా చట్టాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు కురుగొండ సచివాలయం పరిధిలో 28 వేల కోట్ల రూపాయల నిధులను సంక్షేమాన్ని కేటాయించార ని తెలిపారు.రైతు సంక్షేమానికి రైతు భరోసా కేంద్రా లను ఏర్పాటు చేశారన్నారు.నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి సంక్షేమ రూపంలో ఆర్థిక సహా యం అందించారని తెలిపారు.మాట ఇచ్చారంటే మడమ తిప్పని నేత జగన్మో హన్ రెడ్డి అన్నారు. మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి హామీలను 99 శాతం నెరవేర్చిన మనసున్న వ్యక్తి జగన్మో హన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల శెట్టి శ్రీలక్ష్మి,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరణి దిలీప్ కుమార్ రెడ్డి,వేణురెడ్డి,ఎంపీడీవో రజినీకాంత్,పిఓపిఆర్డి మోహన్,పంచాయతీ సెక్రట రీ రమేష్ ,సచివాలయ సిబ్బంది,గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.







# సంక్షేమ అభివృద్ధి జగనన్న ధ్యేయం




## పెళ్లకూరు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి

**పెళ్లకూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని పెళ్లకూరు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి అన్నారు. పునబాక సచివాలయం కన్వీనర్ అట్లా కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెళ్లకూరు ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్ రెడ్డి ,పెళ్లకూరు జడ్పిటిసి పిసికిల్లా,మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అబ్బో వెంకటరత్నం స్థానిక పునబాక ఎంపీటీసీ కుమార్ స్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పెద్ద పేదవాడికి అందించాలని లక్ష్యముతోనే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 99% నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి గానే అన్నారు జడ్పిటిసి మాట్లాడుతూ నాడు నేడు కింద ప్రతి స్కూల్లోనూ ప్రైవేట్ స్కూల్ కు దీటుగా మన ప్రభుత్వ స్కూల్లో ఏర్పాటు చేయటం ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని కొని ఆడారు మండల కన్వీనర్ మాట్లాడుతూ 2024లో జగన్మోహన్ రెడ్డి మల్ల గెలిపించుకోవాలని మాట్లాడారు పునబాక కన్వీనర్ అట్ల కృష్ణయ్య మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్రం చేయలేని సంక్షేమ పథకాలు మన ఆంధ్రప్రదేశ్ లోనే కొనసాగుతున్నాయి దీనికి నిదర్శనం ఒక పునబాక సచివాలయంలోనే డి బి టి నాన్ డిపిటి ద్వారా అయితే పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ప్రజలకు వివరిస్తూ 15వ రకాల సంక్షేమ పథకాలు 22 కోట్ల 14 లక్షల 34,353 రూపాయలు అందించిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు అందువలన ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మల్ల 2024లో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలి ప్రజలకు వివరించారు







## శ్రీసిటీని సందర్శించిన కేంద్ర అదనపు కార్యదర్శి

**శ్రీసిటీ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కేంద్ర వాణిజ్యం %ఢ% పరిశ్రమల ప్రమోషన్ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డి.బాలమురుగన్ శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, పరిశ్రమలకు అందిస్తున్న పలు సౌకర్యాలు, సుస్థిరత చర్యలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యకలాపాలు తదితర శ్రీసిటీ ప్రత్యేకతలు గురించి ఆయనకు వివరించారు. ఎంతో ఆసక్తితో శ్రీసిటీ గురించిన వివిధ అంశాలపై బాలమురుగన్ ఆరా తీశారు. చర్చల అనంతరం పారిశ్రామికవాడ పరిసరాలను ఆయన సందర్శించారు. శ్రీసిటీ అద్భుతమైన మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతా వరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సామాజిక ఆర్థిక పురోగతిని ప్రోత్సహిస్తూ, పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ సుస్థిరత లక్ష్యంగా పయనిస్తున్న శ్రీసిటీ ప్రగతిని ఆయన ప్రశంసించారు.బాలమురుగన్ సందర్శన తమకు చాలా ముఖ్యమైనది అంటూ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానించారు. ఆయన పరిశీలనలు సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి అత్యంత ప్రయోజనకరమన్నారు.

## తిరుపతి జిల్లా చేనేత సదస్సు ను జయప్రదం చేద్దాం

### - చేనేత కార్మిక యూనియన్ పిలుపు

**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఈ నెల 26 న సూళ్లూరుపేట లో జరుపతలబెట్టిన చేనేత కార్మిక సదస్సును జయప్రదం చేద్దాం అని చేనేత కార్మిక యూనియన్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు జక్కల మునస్వామి పిలుపునిచ్చారు.చేనేత పరి రక్షణ,చేనేత వృత్తి ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ,భవిష్యత్ కార్యక్రమం,తదితర విషయాలు పై సమాలోచన జరుగుతుందని తెలిపారు.అల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా నూతన కమిటీ ఏర్పాటు కు ప్రత్తిపాదనలు ఉంటుందని తెలిపారు.చేనేత కుల సంఘాలు,చేనేత కార్మిక సంఘాలు,వివిధ రాజకీయ చేనేత విభాగం,చేనేత శ్రేయోభిలాషులు,ప్రతినిధులు తదితరులు పాల్గొంటారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక యూనియన్ మహిళా నాయకురాలు బుర్రా తిరుపతమ్మ,మండల కన్వినర్ మాచర్ల శేఖరయ్య,సీనియర్ నాయకులు బుర్ర కృష్ణమూర్తి,గులపల వెంకటరమణయ్య,కల్లూరు వెంకటేష్,చేనేత జాతీయ మీడియా సలహాదారు గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
శనివారం 25 నవంబర్ 2023



# లోకా అదాలత్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

**రాజీ మార్గమే రాజా మార్గం అది తెలుసుకునే వాడి జీవితం బాగుంటుంది**

**ఈ సదా అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి 7వఅడిషనల్ డిస్టిక్ జడ్జ్ షమ్మీ పర్విన్ సుల్తానా బేగం**

**గూడూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుపతి జిల్లా గూడూరు స్థానిక కోర్టు నందు 09.12.23 జరగబోయే లోకా అదాలత్ కచ్చిదారులందరూ చదివి సద్వినియోగం చేసుకోవాలని 7వఅడిషనల్ డిస్టిక్ షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం తెలియజేశారు షమ్మీ పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ తొమ్మిదో తారీఖు జరగబోయే లోకా ఆదాలత్ అందరూ కచ్చిదారులు సద్వినియోగం చేసుకొని రాజీపడి మంచిగా ఇరువైపులా ఆనందంగా వెళ్లాలని రాజి మార్గమే రాజమార్గం అని అది తెలుసుకున్నవాడు జీవితం బాగుంటుంది ఈ సదా అవకాశాన్ని ప్రజలు వినియోగం చేసుకొని అందరు సంతోషంగా ఉండాలని తెలియజేశారు అంతేకాకుండా పోలీసు వారు ప్రజలందరికీ లోకా అదాలత్ అంటే ఏమిటో కచ్చిదారులకి తెలియపరిచి కేసులు రాజి పడేటట్టు చేయమని పోలీసు వాళ్ళకి తెలియజేశారు సీనియర్ సివిల్ జడ్జ్ మురళీధర్ జేఎంఎఫ్సి లోకనాథం పి పిలక్ష్మి నారాయణ వన్టౌన్ సిఐ హజరత్ బాబు రూరల్ ఎస్సై మనోజ్ కుమార్ చిలకూరు ఎస్సై అంజిరెడ్డి పి ఎల్ వి సుబ్బయ్య కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అధికారులు ఫిర్యాదు చేస్తేనే పట్టించుకుంటారా

**నాయుడుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** ప్రకృతిని కాపాడాలంటూ ప్రభుత్వాలు పథకాలు పెట్టి మరి నినాదాలు చేస్తున్న కొందరు కార్పొరేటర్లు నిర్ధాక్షణ్యంగా వారికి ఏమాత్రం సంబంధం లేని చెట్లను నరికేసి వారి వ్యాపారాలకు మెరుగులు దిద్దుకుంటున్నారు. ఓ పక్క ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజలకు చెట్లను నాటాలంటూ ప్రకృతిని కాపాడాలంటూ ఇంటికో చెట్టు ప్రగతికి మెట్టు అంటూ ప్రజల మనసుల్లో నాటుతుంటే ఇవన్నీ మాకు పట్టవని మా ధనార్జనే మాకు ముఖ్యమని నిరూపిస్తున్నారు కొంతమంది వ్యాపారస్తులు ఇందుకు నాయుడుపేట లోని ఓ సంఘటన సాక్ష్యం. ఉపక జోరుగా వర్షం పడుతున్న లక్ష పెట్టకుండా నాయుడుపేట శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ పక్కన నూతనంగా నిర్మించిన కార్తికేయ ఇన్ హెూటల్ యాజమాన్యం ప్రభుత్వ స్థలంలో రోడ్డు పక్కన ఎంతోమందికి నీడ నిస్తున్న ఓ చెట్టును ఏ అధికారి వద్ద ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్దాక్షిణ్యంగా నరికించడం అధికారుల పట్ల, ప్రకృతి పట్ల వారికి ఉన్న భయం బాధ్యతను తెలియజేస్తుంది. ప్రకృతి సంరక్షణకై ఏర్పాటు చేసిన అటవీ శాఖ వ్యవస్థ వారికి ఏమి సంబంధం లేదన్నట్టు వ్యవహరిస్తుంది. ఈ సంఘటనపై నాయుడుపేట ఎఫ్ఆర్ఓ భాస్కర్ రెడ్డిని వివరణ కోరగా మాకు ఆ చెట్టు ఏ స్థలంలో ఉందో దానికి సంబంధించిన అధికారులు ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే పట్టించుకుంటాం మాకు ఎవ్వరూ ఫిర్యాదు చేయలేదంటూ నిర్లక్ష్య ధోరణితో స్పందించడం గమనార్కం వారిలా స్పందించడానికి వారు కున్న కారణాలు ఏమిటో వారే తెలియజేయాలి. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి ఎవరి ఇష్టానుసారం వారు చేస్తున్నారంటూ ప్రజలు బారాటంగానే విమర్శిస్తున్నారు ఇలాంటి చర్యలు మున్ముందు జరగకుండా అటవీ శాఖ అధికారులు ఇకనైనా ముందుకొచ్చి ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సంక్షేమం,అభివృద్ధే జగనన్న ధ్యేయం





**సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి**

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మండలం పరిధిలోని కోటపోలూరు2 సచివాలయం నాదెండ్లవారి కండ్రిగ పంచాయతీ లో సర్పంచ్ మరియు మండల కో ఆప్షన్ సభ్యులు వెల్లూరు సుకుమార్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలను అక్కున చేర్చుకుని వారి అభ్యున్నతికి చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఓటుబ్యాంకు రాజకీయాలకు పరిమితం చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి బడుగు,బలహీన వర్గాలను విస్మరించారని విమర్శించారు. సామాజిక సాధికారతే ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేసి, రాజకీయ నిర్ణయాత్మక శక్తిగా బడుగులకు అవకాశం కల్పించి,రెండేళ్ల కోవిడ్ సంక్షోభాన్ని అధిగమించి, ఆర్థికంగా,ఆరోగ్యంగా భద్రతను,నమ్మకాన్ని కల్పించి మైనారిటీల అభివృద్ధికి కట్టుబడి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. నాడు%--%నేడుతో విద్యారంగంలో,సురక్ష ద్వారా వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి 96 శాతం కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం అమలు చేస్తూ,అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి పార్టీలకతీతంగా జగనన్న అమ్మ ఒడి,వసతి దీవెన,విద్యాదీవెన,వైఎస్సార్ రైతు భరోసా,సున్నావడ్డీ,ఉచిత పంటల బీమా,ఫించన్ కానుక, చేయూత, ఆసరా,నేతన్న నేస్తం, జగనన్న చేదోడు,కళ్యాణమస్తు, షాదీతోఫా,జగనన్న తోడు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానిదేనని వివరించారు. అంతకుముందు వైయస్సార్ పార్టీ జెండాను ఆవిష్కరించి,గడప గడపకు వెళ్లి,ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ,సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోహన్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి,వీరాస్వామి,రమేష్ రెడ్డి, ముచ్చకాల హర్ష, శ్రీను, చిన్న రాజ, రంజిత్,మరియు ఎంపీడీఓ,సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటరీలు,సంబధిత అధికారులు పాల్గొన్నారు.



# ఎంబీయూలో షేక్స్పియర్ గార్డెన్ ప్రారంభం



**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** యం.బి.యు లోని శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఎం బి యు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి శుక్రవారం షేక్స్పియర్ గార్డెన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ దేశంలోని ప్రతి సి.బి.యస్.ఇ స్కూల్లో షేక్స్పియర్ గార్డెన్ ఉండాలనే మార్గదర్శకాలు ఉన్నాకాని ఎవ్వరూ ఇంతవరకూ దీనిని పాటించలేదన్నారు. దేశంలోనే మొదటి సారిగా సి.బి.యస్.ఇ స్కూల్లో షేక్స్ పియర్ గార్డెన్ ను ఏర్పాటు చేసిన ఘనత శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ కి దక్కిందని పేర్కొన్నారు. ఇందులో ముఖ్య ఉద్దేశ్యం షేక్స్పియర్ కాలంలో ఉన్న అన్ని రకాల ధాన్యాలు, పండ్లు ఆయన రచనలలో తెలియచేశారని వీటిని పెంచడం ద్వారా విద్యార్థులలో సాహిత్యాభిరుచిని పెంచడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కల్పించడమే ఈ గార్డెన్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ గార్డెన్ లో నిమ్మ, దానిమ్మ, ఉసిరి, అరటి, చెఱకు, వరి, ఆరెంజ్, ఉల్లి, అల్లం, రెడ్ ఆపిల్, గ్రీన్ ఆపిల్, బీన్సు, సొర, బీర, క్యారెట్, పుదీన, ఆవాలు, మిరియాలు, మొక్కజొన్న, బంగాళదుంప, ముల్లంగిమ మొదలైన మొక్కలు పెంచబడుతున్నాయని పేర్కొన్నారు. అదే విధంగా హెర్బల్ గార్డెన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సహజ సిద్ధంగా లభ్యమయ్యే ఔషద మొక్కలను ఇందులో పెంచుతున్నారు. కరివేపాకు, నేరేడు, జామ, తులసి, తెల్లజిల్లేడు, పిప్పతీగ, మందారం, నల్లేరు, వాము, అలివేర, కప్పరిల్లా, మునగ, అడవి పసుపు, తంగేడు, అస్వగంథ, శతావరి, వామిలి, రణపాల, అత్తిపత్తి, గురివింద, పిల్లగన్నేరు, లక్ష్మణ ఫలము, మధువాక మొదలైన ఔషధ మొక్కలన్నీ ఏర్పాటు చేయడం జరిగింది. వీటి ద్వారా పిల్లలలో ఆరోగ్యం పట్ల అవగాహన ఈ మొక్కల ద్వారా లభించే ఆరోగ్య రహస్యాలను కూడా పిల్లలకు తెలియజేయబడుతుందని
ఇవి అన్నీ దృష్టిలో ఉంచుకొని యం.బి.యు ఛాన్సలర్ డాక్టర్ మోహన్ బాబు ప్రొ ఛాన్సలర్ మంచు విష్ణు ఈ గార్డెన్ పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేష్ పటేల్, సి.ఏ.ఓ తులసి నాయుడు, అకౌండ్స్ ఆఫీసర్ అవినాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.